
# చైతన్య మానసం

టిగొటి ఇందిరాదేవి




చేతన టెన్త్ క్లాస్ డిస్టింక్షన్‌లో పాసైంది. ఇప్పుడు ఇంటర్‌లో ఏ గ్రూపు తీసుకోవాలి అన్నది చర్చనీయాంశమైంది-భోజనాల దగ్గిర-

"ఎం.పి.సి తీసుకోతల్లీ! ఎమ్‌సెట్ రాసి ఏం కంప్యూటర్ ఇంజనీరింగో చేసేసి ఇంచక్కా అమెరికా ఫ్లైట్ ఎక్కేసి ఎమ్.ఎస్.లాగించి మంచి జాబ్ సంపాదించి జీవితంలో హాయిగా సెటిలైపోవచ్చు. అప్పుడు డాలర్ల వర్షమేననుకో నీ యింట" అన్నాడు బాబాయి రమాకాంత్. అతను సైంటిస్ట్.

"అది కాదే చెల్లీ! సైన్సు గ్రూపు తీసుకున్నావంటే హాయిగా డాక్టరైపోయి రెండు చేతులా సంపాదించుకోనచ్చు. బియస్సీ చదువుతున్న అన్నయ్య అఖిల్ అయిడియా చెప్పాడు.

"ఆఁ రమ్మన్నారు తిమ్మన్న బంతికి-మాటలా ఎమ్‌సెట్‌లో ర్యాంకు తెచ్చుకుని మెడిసిన్‌లో చేరటమంటే నానా అవస్థపడి డాక్టరైతే మటుకు ఏమంత లాభం? అమెరికా వాళ్ళు రానియ్యరే" అన్నది ఆమె పిన్ని శ్రావ్య.

"చేతూ! నువ్వు ఏమన్నా చదువు. కానీ తప్పక ఎయిర్‌హోస్టెస్‌వి కావాలే" అన్నది అక్క అనిత. అమె బికాం చదువుతున్నది.

"కాదు కాదు పైలట్‌ని కావాలి అక్కా నువ్వు" అంది చెల్లెలు శ్రద్ధ-నైన్త్ క్లాసు.

'అక్కా! అక్కా! ఐ.పి.ఎస్ కావాలంటే ఏం చదవాలి? నువ్వు యూనిఫారంలో బలే బావుంటావు" తమ్ముడు మనోజ్ చెప్పాడు -ఏడో క్లాసు వాడు.

"అప్పటి దాకా చోద్యం చూస్తు న్నట్లు నిలబడి పరధ్యానంగా వడ్డి స్తున్న చేతనా వాళ్ళమ్మ "చేతూ! నేనొకటి చెప్పనా?" అన్నది. ఆవిడ పేరు సీతమ్మ.

"అమ్మో! అమ్మ భారత భాగవతాలు చదవమంటుందేమో"అన్నాడు అఖిల్.


అప్పుడు కల్పించుకున్నాడు చేతన తండ్రి సుందరం- "అంటే పుస్తకాలు చదవటం నేరమంటావా అఖిల్?" అన్నాడు.

"కాదా మరి డాడీ! పాత చింతకాయ చదువులు ఇప్పుడు పనికిరావు" అన్నాడు అఖిల్.

"అలాగా! ఇందాకట్నుంచీ చూస్తున్నాను. ఎవరూ ఆర్ట్స్ మాట ఎత్తరేం? బియ్యే ఎమ్మేలు చదువులు కావా? సైన్సు చదివితే బుద్ధి వికసిస్తుందేమోగానీ ఆర్ట్స్ చదివితే మనసు విశాలమౌతుంది అని తెలుసా మీకు" అన్నాడు సుందరం.

"అదేనండీ, ఇందాక నేను చెప్పబోయింది"అన్నది సీతమ్మ.

వాళ్ళిద్దర్నీ చూసి అంతా ఒకటే పనిగా



## బాగా చేసేదాన్ని

ఆర్తీ ఛబ్రియా 'తుమ్‌సే అచ్ఛా కౌన్ హై'లో కిమ్‌శర్మ రోల్ నాకు ఆఫర్ చేసుకుంటే, అంత కంటే బాగా చేసేదాన్ని అంటోంది. ఎవరైనా చేసిన దాన్ని చూస్తే అలాగే అనిపిస్తుంది. తాను స్వయంగా చేసుంటే తెలిసేదని కిమ్‌శర్మ వాదిస్తోంది. ఇంతకు ముందు కిమ్‌తో గ్రేసీ విరోధం తెచ్చుకుంది. ఇప్పుడు అదే కోవలో ఆర్తీ ఛబ్రియా కూడా చేరింది.

నవ్వారు కాసేపు. తర్వాత జాలి పడ్డారు.

"అయ్యో! మారుతున్న ప్రపంచం మీకు కనబడట్లేదా?" అన్నారు.

"ఏం ప్రపంచం మారితే మనం ఆర్ట్స్ చదువుకోకూడదా?"అన్నాడు సుందరం.

"ప్చ్ ఆర్ట్స్ చదివితే ఉద్యోగాలు రావు అన్నయ్యా"అన్నాడు రమాకాంత్.

"చదువుకి ఆర్థిక ప్రయోజనమే పరమార్థం అని నిష్కర్షగా తేల్చేశారే, బావుంది. మనం సృష్టించుకుంటున్న ఆశల వలయానికి ఆర్ట్స్ సరిపోవు. పంచరంగుల డాలర్ల కలలకీ అంతం లేదు. ఆడవాళ్ళూ మగవాళ్ళూ కూడా యుద్ధప్రాతిపదిక మీద చదివి ఉద్యోగాలు సంపాదించకపోతే రోజు గడవదన్న భయమే-మీరంతా ఆశపడుతున్న భూలోక స్వర్గమైన అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మన దేశపు అబ్బాయికి తనతో సమానంగా కానీ తనకంటే కాస్త ఎక్కువగా కానీ సంపాదించే అమ్మాయి దొరక్కపోతే పెళ్ళికాదు. ఏంటో మరి?"...ఎప్పుడొచ్చి నుంచుందోగాని ఆయన తల్లి రమణమ్మ అన్నది. వీడు ఎఫ్ఫే చదువుతుండగా పెళ్ళి చేశాం. అప్పుడు నా కోడలు ఎనిమిదో క్లాసు. వీడికి తర్వాత తాలూకాఫీసులో గుమాస్తా ఉద్యోగం వచ్చింది-ఏమిరా! ఇంత కుటుంబంబానే లాక్కొచ్చాడే-తృప్తి వుండేదిలే అప్పుడు మనుషులకి" అన్నది ఆయాసపడుతూ.

"అత్తయ్యా! మీరెందుకొచ్చారు? పడుకుందురుగాని పదండి. అప్పుడు మన అదృష్టానికి టీ.వీ లేకపోవడమే కారణం. అసలు ఇప్పటి పరిస్థితి వేరులెండి" అంటూ ఆవిడను పట్టుకుంది సీతమ్మ.

"ఏం వేరే నా మొహం. మగాళ్ళకైనా ఉద్యోగాలు సరిగ్గా దొరుకుతున్నాయా? ఇహ ఆడపిల్లల ఉద్యోగాల హడావుడొకటా? అంటే మొగుడుకీ పెళ్ళాని ఎంచక్కా ఉద్యోగాలైనా వుంటాయి. లేకపోతే ఇద్దరికీ వుండవు అంతేనా?"

"అయ్యో అత్తయ్యా! ఇట్లా అంటే ఊరుకోరు. అభివృద్ధి నిరోధకులని తిడతారు. మీరు పదండి" అంటూ అత్తగార్ని లాక్కెళ్ళింది సీతమ్మ. ఆడపిల్లలకీ ఉద్యోగాల గాభరాకూడా తప్పదా దేవుడా!" అని గొణుగుతూనే వెళ్ళిందా ముసలావిడ.

"ఏమిటో తాలూకాఫీసు ఉద్యోగాలూ పెన్షన్ ఆఫీసు ఉద్యోగాలూ...ఇప్పుడు కంటికి ఆనుతున్నాయా?"

"మా కాలంలో లాగా ఈ ముసలావిడకి ఏం తెలీదు" అన్నాడు సుందరం.

"అన్ని మటుకు అందరికీ వస్తున్నాయిటండీ" అన్నది సీతమ్మ.

"ఇంతకీ ఏమంటారమ్మా వదినా మీ ఆలూమగలూ?" అడిగాడు రమాకాంత్.


"ఆర్ట్స్ చదవమంటారు. ఆర్ట్స్ క్లాసు రూముల్లో బూజులు దులిపించి మనమ్మాయిని చేర్పిద్దాం అంటారు" అన్నది శ్రావ్య.

"ఆ హిస్టరీ, సోషియాలజీ...అబ్బ ఏమిటో అవన్నీ బోర్..."అన్నది అక్క దిగులుగా.

"బోరేమిటే మరీనూ...చరిత్ర చదవకపోతే మనమెవరమో ఎట్లా తెలిసేది? ఈ రోజు ఇలా భూమి మీద మనం సైన్సు ఎలా చదువుకోగల్గుతున్నామో ఎలా తెలిసేది? చరిత్ర చెప్పే గుణపాఠాలు ఎవరికైనా అవసరమే. మన కాళ్ళ కింద నేల ఏమిటో మనవెనుక నేపథ్యం ఏమిటో అఖ్ఖర్లేకుండానే సైన్సు చదివేసుకోగల్గుతున్నామా ఈనాడు? భావాల్లో లాలిత్యం మనసుల్లో మృదుత్వం ఆలోచనల్లో విశ్వమానవ శ్రేయం ఏవీ అఖ్ఖర్లేదు. డాలర్ల వర్షం చాలు. కంప్యూటర్ల కడగంటి చూపు చాలు-ధన్యులమైపోవడానికి. డబ్బు నూరుకు తాగితే ఆనందం ఊడిపడుతుంది కాబోలు-ఒక్క మంచి పాట, మంచి సాహిత్యం అసలెవరికీ అవసరం లేదు. పైగా లిటరేచర్ చదివేవాళ్ళని చూస్తే ఎగతాళి కూడానా? కంప్యూటర్లూ టీ.వీలు, ఈమెయిళ్ళూ మనుషుల మధ్య ఎంత అంతరాలు, దూరాలు స్వార్థం పెంచుతున్నాయో ఎవరూ పట్టించుకోరేం? మానవ సంబంధాల్లో ఈనాడు మాధుర్యమన్నది వుందా? ఆప్యాయంగా, నిస్వార్థంగా ఎదుటి మనిషితో మాట్లాడటం మర్చిపోయాం గదా-ఫోన్లు కూడా

## మరో హెలెన్

ఇషా గోపికర్ తన సెక్సీ డాన్స్‌తో బాలీవుడ్‌ను ఒక ఊపు ఊపిన తరువాత, మరో చిత్రం 'కాంటే'లో కూడా సెక్సీడాన్స్‌తో టీనేజ్ యువకుల నుంచి ముసలి వారి వరకూ అందరినీ అలరిస్తోందట. బాలీవుడ్‌లో ఇషాను మరో హెలెన్‌గా అందరూ భావిస్తున్నారు. ఇక ముందు ప్రతి సినిమాలో ఇషా డాన్స్ తప్పకుండా ఉండే సినిమాలు వస్తాయని అంటున్నారు. ఇక ఇషా పంట పండినట్లే.



తగ్గిపోయి ఈ మెయిలు వచ్చేసరికి నాలుగు అక్షరం ముక్కలు ఉత్తరంలో రాసే శ్రమ ఎవరికీ లేదుగడా. పోస్ట్‌మ్యాన్‌లకు ఖాళీ ఒక్క చమత్కార పూరిత హృదయాహ్లాద సంభాషణ ఆనందించే వాళ్ళెవరన్నా వున్నారా?"

సీతమ్మ కాస్త ఆవేదనగానే అన్నది-"పిచ్చితానా! కంప్యూటర్లో కాసిని ఫ్లాపీలు తయారు చెయ్యటానికి ఉపయోగపడాలిగాని ఆ కాస్త టైమూ పిచ్చి రాతలూ కళలూ-వీటికి దుర్వినియోగం చేసుకుంటారా ఎవరన్నా-సైన్సుతో అద్భుతాలు-మెదడుకి నిత్యం టెన్షన్లూను. డబ్బు సంపాదించేస్తూ టెన్షన్లు పోవడానికి మందులు మింగేస్తూ పచ్చదనం కరువైన ఎడారిలాంటి బ్రతుకు బ్రతుకుతూ మనం కోల్పోతున్నదేమిటో తెలిసేసరికి అంతా అయిపోతుంది. మృగాలూ మనుషులూ అంతా కలగాపులగం" అన్నాడు సుందరం-తర్వాత కుటుంబ సభ్యులతో కొంత వాగ్వివాదం జరిగాక...

"అది కాదు నాన్నా. మీకు ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు. సరే హిస్టరీ వల్ల ఉపయోగాలున్నాయన్నారు. మన తల్లి దండ్రులు తాత ముత్తాతలు, వీరంతా కూడా చరిత్ర వ్యక్తులే అన్నారు-ఒ.కే.-సైన్సు కనిపెట్టిన మహనీయులంతా ఇవాల్టి వ్యక్తులు కాదు కనుక వాళ్ళంతా హిస్టరీ కిందకి వస్తారు. న్యూటనూ లూయీ పాశ్చరూగ్రాహం బెల్లూ క్యూరీసతీ ఐన్‌స్టీనూ వీరంతా కూడా చారిత్రక వ్యక్తులే గనక వాళ్ళూ పనికిరారు. వాళ్ల సూత్రాలూ వాళ్ళ అవిరళ కృషీ కూడా మనకి పనికిరాదన్నారు. పోనీ ఆ విషయం వదిలేద్దాం"అన్నాడు సుపుత్రుడు.

"ఏమిటిరా వదిలేయటం? తెలుగు భాష ఏం మిగిలిందీనాడు. అంతా నాశనమైంది. జ్యోతిర్మయం వాఙ్మయమ్-లిటరేచర్ లేకపోతే లైట్ లేదు. చీకటిలో తారట్లాడాల్సిందే అని అర్థం వెలుగు లేకపోయాక ఏం సాధించీ ఏం లాభం? మన భాషనే తీసుకుందాం. అసలే అంతంత మాత్రంగా మాట్లాడుతున్న మన తెనుగు టీ.వీ అనే భూతం పట్టి నోరు కుట్టేసుకుంది. మనిషికీ మనిషికీ మధ్య మాటా మంతీ లేదు. ఆప్యాయతా, ఆదరణ ముందే సున్నా. టీవీ అంటుకు పోయి ఆకృతకమైన పిచ్చి పిచ్చి ఇతర యాక్సెంట్లతో ఖూని అయిపోయి ఎలాగో బతుకు వెళ్ళదీస్తోంది దేశం. ఎంత భాషా దారిద్ర్యం వచ్చి పడిందిరా మనకి-మధురమైన మన భాషకి ఎంత దుర్గతి పట్టిందమ్మా. ఇన్ని టెన్షన్లు పడి పిచ్చాసుపత్రి చుట్టూ ధ్యాన కేంద్రాల చుట్టూ తిరిగే బదులు ఒక ఎంకి పాటో చక్కటి పద్యమో మంచి వాక్చిత్రమో గుర్తు చేసుకుంటే-రసపారవశ్యానికి చేరుకోక పోయినా సామాన్య మానవుడు మనశ్శాంతినైనా పొందగలడు. అయ్యో ఇప్పుడు ఇంగ్లీషులో తప్ప మన భాష మాట్లాడితే పిచ్చి వాళ్ళను చూసినట్లు చూస్తున్నారే-వరాల తెలుగుకి వెయ్యేళ్ళే కాబోలు ఆయర్దాయం. ఏం సాధించినా ఆడపిల్లలే సాధించాలనిపిస్తోంది.

దమయంతి రెండవ పెండ్లికి ధరలో గల రాజు లెల్ల దడదడ వచ్చీ అనోపొగచుట్టకు సతి మోవికి అనో పొగతాగనివాడు దున్నపోతైపుట్టున్ అనో మాటల్లో దొర్లిపెంత హాయి. అయినా మాటలే కరువైనాయిలే అసలు-బావా! ఎప్పుడు వచ్చితీవు అని గొడ్లు కాసే అబ్బాయిలు ఎంత బాగా పాడుతుండేవాళ్ళు-జగమే మాయ బతుకే మాయ-కూడా వాళ్ళు పాడుకోగలిగారంటే-మనకా అదృష్టం లేదిప్పుడు. 'వే మరున్ మరున్ మరున్ మృగాంకమత్తకోకిలాదులన్ అనో ఇంద్రోపలరోచిమాసి తలయూచియులూచి రసో చితంబుగన్ అనో ఈ బిడారు మృగీమదశ్రీబిడారు అనో తీయగ పంచదార వెనుదీయగ గ్రహింపుమానను ద్వితీయగన్ అనో తల్చుకుంటే మైమరచిపోమూ? ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కెక్కి ఏడుస్తోంది అన్నట్టుంది తెలుగు-ఏం

"నాజూకు లేదురా నండూరి సుబ్బా" అన్న దుగ్గిరాల జోక్‌ని గుర్తు చేసుకోవచ్చు. లేదా? వియద్దునీవికసిత హైమాంభోజము నాసింపను


మట్టిలోన విరబూసిన మల్లియలేనాకిష్టము అన్న సినారే సూక్తో-ఒక వేలు కాదు అయిదు వేళ్లు(చెంపమీద)విడిచిన బావగారు అనే పానుగంటి చమత్కారమో తలుచుకుంటే ఎంత రిలీఫ్‌గా వుంటుంది ఈ పారిశ్రామికీకరణ వత్తిళ్ళల్లో-

దేశమును ప్రేమించుమన్నా
మంచియన్నది పెంచుమన్నా
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరకులు నింపవోయ్
దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్
ఆకులందున అణగిమణిగీ
కవితకోయిల పలుకవలెనోయ్

అన్న మహాకవి గురజాడ జాడ మనోహరం కాదా? 'ముందు తెలిసెనా ప్రభూ! నీరాక-ఈ మందిరమిటులుంచేనా' అన్న కృష్ణశాస్త్రిగారి పాటలో ఎంత అర్థముంది.

నా జాతి పూర్వ ప్రధాజీవరహితమై శక్తినాడుల యందు జచ్చిపోయి నా మాతృభాషనా నాదుష్ట భాసల యౌద్ధత్యమును తలనవధరించి అని మొత్తుకున్న విశ్వనాధ వారి వేదన ఎంత నిజం-అరవ, హిందీ యాక్సెంట్లతో టీ.వీ తెలుగు మన మాటల్లోకి వచ్చి పడింది ప్రభంజనంలాగా-అసలే ఇంగ్లీషు వత్తిడితో నడ్డి విరిగి కుయ్యోమంటున్న అందాల తెలుగు భాష అరవ తర్జుమా హిందీ అనువాదం సీరియళ్ళతో మొర్రోమని మొత్తుకుంటోంది. తెలుగు సినిమాకెళ్తే ఆ హీరోయిన్ ఏ భాషమ్మాయో తెలీదు. సినిమా పాటలు తెలుగు వాళ్ళు పాడరు. కథేమో వేరే భాషకి అనుసరణ లేదా నీచాభిరుచి చలనచిత్ర సీమని ఏలుతున్నది. హుఁ ఏం దౌర్భాగ్యం పట్టింది మన తెలుగుకి" తల్లిదండ్రులు ఆవేదన పడ్డారు. పిల్లలు కాస్త చలించారు.

సరే తప్పనిసరిగా తెలుగూ హిస్టరీ చదవక



తప్పదని ఏదో మాలాంటి మేధావులంతా అంగీకరించాంగానీ...మిగతా ఆర్ట్స్ మాట-అవి మరీ బోరుగదా, అని సందేహం వ్యక్తం చేస్తున్నాం" అన్నారు అఖిల్ అనితా రమాకాంత్ శ్రావ్య.

"అమ్మయ్య హిస్టరీ చదవడానికి ఇప్పటికి తమరు దయతో అంగీకరించారా? బావుంది. చరిత్ర చదవని జాతి ఏమౌతుందో తెలుసా? చరిత్రహీనమైపోతుంది. ఆ పాట మీకు తెలుసా?" అని ఆగాడు సుందరం.

"నాకు తెలుసు. పాపం వీళ్ళకేం తెలుసు?" అంది సీతమ్మ. "పాడరాదుటమ్మా వదినా అదేమిటో"అన్నాడు రమాకాంత్. "పాడనుగాని చెప్తాను"చరిత్ర ఎరుగని మహాపాతకము మా దేశానికి పట్టిందా? ఆంధ్రదేవా! వెంకటేశ్వరా! విరుపాక్ష స్వామీ" అంది సీతమ్మ.

"ఆఁ ఈ పాట ఎక్కడో విన్నాం"అన్నారంతా.

"నానా అవస్థాపడి ఒకవేపు డొక్కమాడుస్తున్నా లెక్క చెయ్యక దుమ్ము కొట్టుకొని పోయి అరిగి అలుక్కుపోయిన శాసనాలకు సిరా రాసి కష్టపడి చదివి వాటిని గ్రంథస్థం చేసిన మహానుభావులు శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు ఈ మన చరిత్ర హీనులను చూసి కళ్ళంట నీళ్ళు కారుస్తున్నారేమో స్వర్గంలో కూడా. ఆంధ్రదేశ దుస్థితికి ఆదిరాజు వీరభద్రరావు గారు కొమర్రాజు లక్ష్మణరావుగారులాంటి వారు ఎంత ద్రిగ్గుళ్ళిపోతున్నారో-చరిత్ర తెలిస్తే కాని సంస్కృతి తెలియదు-సంస్కృతి తెలియని జాతి అది ఎంత డాలర్లలో మగ్గనీణహికసౌఖ్యాల్లో మునగనీ సుసంస్కృతమైన జాతి కాదు-కానేరదు కదా"అన్నాడు సుందరం కాస్త ఆవేశంగానే.

"మేము ఒప్పుకున్నాంగా-చరిత్రవిద్యార్థులు ఎక్కువమంది కావాలని కోరుకుంటున్నాంకూడా-మిగతా ఆర్ట్స్ వేస్ట్ కదా?"

"ఆర్ట్స్ సరే అమ్మాయిలైనా ఎవరూ భాష చదవరా ఇంక? చదివినా ఏదో మొక్కుబడికి లేదా ముక్కున పెట్టుకుని చదువుతారా? ఈ పరిస్థితి చూస్తే భయం వేస్తోంది నాకు-

నేను సైతం కాఫీ హోటలుకి అరువుపెట్టాను లాంటి పేరడీలు బావుండవా?

"జగతినొక్కమ్మడి సాధింపనెత్తిన రతిమన్మధుల విండ్లు రమణి బొమలు"శ్రీరస్తు భవదంఘ్రిచికురంబులకు మహాభూర్యబ్జములు సితాంభోజనయన అనుకుంటే ఎట్లా వుంటుందీ, పబ్లిగ్గా పచ్చి శృంగారం చదువుకుంటే ఎట్లా వుంటుంది-ఫలానా వారు అనంతపురంకు ప్రయాణంలాంటి ముద్రణాదోషాలు ఎంత నవ్విస్తాయి-అనంతపురానికి అనటం తెలీదాయెమరి-అందరూ తెలుగు పండితులై పరిఢవిల్లమనినా ఉద్దేశం కాదు-పరిచయం చేసుకోమని మీ అందరి అంతిమ లక్ష్యమూ అయిన అమెరికా తనవారసత్వ సంపదను మన లాగా మటుకు అధోగతి పాలు చేసుకోదు గాక చేసుకోదు. మనవాళ్ళను మీ కవులను గురించి చెప్పమని అమెరికా వారో లండన్ వారో తదితరాంగ్ల భాషాశోభితులు అడిగితే తెల్లెత్తే మెమ్మెమ్మే-అని పోతనా, నన్నయా తిక్కనా అంటూ ఆగిపోతారో ఏమో అని నా గుండె తల్లిట-ఏ దేశమేగినా మన జాతి సంస్కృతీ చరిత్ర భాషావైభవాలను వెదజల్లాలనే నా అభిలాష" అంది సీతమ్మ.

"నావెమ్మా-ఉభయభాషాప్రవీణురాలి వాగ్ధోరణికి దిమ్మ తిరిగిపోలా మీకు?"అని భార్యని ఆట పట్టించాడు సుందరం.

"అన్నయ్యా! ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అన్నాడు శ్రీశ్రీ. అందుకే రమాకాంత్ నసిగాడు మళ్ళీ.

"అందుకే ఆ పరపీడన ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? ఏయే వైఫల్యాల వల్ల ఏయే పరాజయాల మధ్య జరిగింది? ఇప్పుడు మనం ఆచరించవలసిన నీతి ఏమిటి? ఫ్రెంచ్ విప్లవం ఏం శాసించింది? మూడవ కర్ణాటక యుద్ధం ఏం మొత్తుకుంది? ఓర్గుగల్లు ప్రతాపరుద్ర చక్రవర్తి అపరాధం ఏమిటి? అనేవి తెలుసుకుంటే ఇంకాస్త విజ్ఞానం పెంచుకుని మంచి భవిష్యత్తుకి మార్గాలు, వేసుకోగలంగదా. దేశభాషలందు తెలుగు లెస్సగా బలికిన మహారాజుల మాట అమలు చెయ్యగలం. ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకూ అయినా" అంది సీతమ్మ.

పోనీ ఏదో మాతృభాష-సరే చదవొచ్చు. కానీ మిగిలిన మానిటీసబ్జెక్టులు బోరు గదా అని పెద్ద పిల్లలిద్దరూ మళ్ళీ సందేహం వెలిబుచ్చారు.

"ఏం బోరు? సోషియాలజీ చదువుకుంటే ఇవాళ మనమంతా ఇట్లా ఒకే ఇంట్లో ఎట్లా అనుబంధాలతో రక్త సంబంధాలతో ఆత్మీయంగా వుంటూ కబుర్లు చెప్పుకుంటున్నామో తెలుస్తుంది. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ నామ్స్ అండ్ వాల్యూస్ లేకపోతే భర్తెవరు? భార్యెవరు? పిల్లలెవరికి పుట్టినవాళ్ళు? దొంగలెవరు? ఎలా తయారౌతారు?ఇలాంటివన్నీ అవగతమయ్యేది ఆర్ట్స్‌తోనే" అన్నాడు సుందరం.

"నాన్నా! ఆర్ట్స్ కాలేజీలో సోషియాలజీ విభాగంలో బీటలు వారిందిట పైకప్పు. కంప్యూటర్ ముద్దు కళలసలు వద్దు. అవటానికి కనువిప్పు" అన్నాడు చేతన తమ్ముడు.

"ఏ బీటలున్నావారనీండి నాన్నా! నేను ఆర్ట్స్ తీసుకుంటాను. ఏమ్మెనో, గ్రూప్‌వన్నో-నవ్వకండి మరి-ఐ.ఏ.ఎస్సో ఏది వీలైతే అది చేస్తాను. ఆర్ట్స్‌తో పీజీ చేస్తే ఉద్యోగం వచ్చినా రాకపోయినా పర్వాలేదు అమ్మాయిలకి-కానీ ఇంజనీరింగో మెడిసినో, కంప్యూటరో చేసి ఇంట్లో కూచోవడం కుదరదు. ఇప్పుడు వెల్లువలా వస్తున్న కంప్యూటరు ఉద్యోగాలు మటుకు ఇంకో నాలుగేళ్ళకి చల్లబడిపోవని గ్యారెంటీ ఏం వుంది?" అన్నది ఇందాకట్నుంచీ ఆలోచిస్తున్న చేతన.

"మంచి నిర్ణయం తీసుకున్నావు తల్లీ!"అన్నారు సీతమ్మా సుందరమూ.

## భయం

క్షణం క్షణం భయం భయం!
పక్కవాడంటే భయం...
నా జీతాన్ని
తన కూడికలూ గుణింతాల్లో లెక్కలేసి
జీతం ఎక్కువగానూ
ఖర్చు తక్కువగానూ చూపి
నాకు మనశ్శాంతి లేకుండా
చిత్రవధ చేస్తాడని!
పైవాడంటే భయం...
అడుగడుగునా సహాయ నిరాకరణతో
హింస పెడతాడని!
కిందవాడన్నా భయమే...
చచ్చు సలహాల శల్య సారథ్యంతో
చంపుకు తింటాడని!
తినాలంటే భయం...
వాటిలో కల్తీలుంటాయని!
తాగాలన్నా భయమే...
నీరు కలుషితమైందని!
గాలి పీల్చాలన్నా భయమే...
పొల్యూషన్ పారలున్నాయని!
అంతెందుకూ?
చావాలంటే భయం
పారిపోవాలంటే భయం
అనుక్షణం భయాల నీడల్లో
పరిస్థితుల్ని ఎదిరించలేను
రాజీతో నిలబడలేను
సగటు జీవినైన నేను
ఎలా బతకనూ?

**- అగస్త్య ప్రగడ హేమంత**